## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:224 | బుధవారం మార్చి 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



# 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు





దిల్లీ: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ (ౖపీ ఖఙఖ్యఖ) నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. ఈ దఫా మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

### హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

**వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**

రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము.

పేజి 2లో ▶



# టిటిడికి పది లక్షల విరాళం

తిరుపతి,మార్చి10(ఆర్ఎన్ఎ): టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ బాలాజీ వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం అందింది. హైదరాబాద్ కు చెందిన కియోరా ఇఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ డా. కోడెల శివరామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్రకు దాత విరాళం డీడీని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డా. కోడెల శివరామకృష్ణను టిటిడి ఈవో అభినందించారు. టిటిడి ప్రధాన ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.



## ఎల్‌పీజీ కొరతలేదు..

### ఉత్పత్తి 10 శాతం పెరిగింది: కేంద్ర ప్రభుత్వవర్గాలు



దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని మంగళవారం కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది.

పేజి 2లో ▶

## చమురు ఆందోళన వేళ.. మోదీ కీలక భేటీ



ఇరాన్ యుద్ధం భారత్‌లో ఇంధన ఆందోళనలు రేకెత్తిస్తోంది . దేశ ప్రజలకు చమురు, గ్యాస్ లభ్యతలో అంతరాయం కలగకుండా చూసేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. పేజి 2లో ▶

# యువ క్రికెటర్లకు ప్రేరణ

- పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు
- ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ
- మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్




# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. పేజి 2లో ▶

## ఖమ్మంలో కవిత అరెస్టు.. హైదరాబాద్‌కు తరలింపు




## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు



# ఉచిత వైద్య శిబిరం

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, మంగళవారం, మార్చి 10:-



జానకిపురం గ్రామంలోని సర్పంచ్ కర్లకుంట సులోచనదావీదు సహకారముతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులు ఎంపీడీవో రమాదేవి, సర్పంచి తో కలిసి ప్రారంభించారు. సాయిరాం సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ విజేష్, శ్రావణి, రేణుక, భరత్ వైద్యులతో ఉదయం 10 నుండి ఒకటి 30 నిమిషాలు వరకు మొత్తం ఓ పి 170 వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో జిపి సెక్రెటరీ శ్రీనివాస్, కర్లకుంట దావీదు, రిటైర్డ్ ఏఎస్ఐ ఉప సర్పంచ్ గంగాధరి భూపతిరావు, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు పంజి దేవమణి, కర్లకుంట సాయమ్మ, చిలక శివ, కర్లకుంట నాగమణి, పంజి రమ్య, గ్రామ పెద్దలు పర్సనబోయిన వీరస్వామి, కోట హనుమంతరావు, పంజి రమేష్, షేక్ సైదులు, చిలక నాగరాజ్, షేక్ సైదా, సయ్యద్ బాజీ, వెన్న బోయిన దుర్గమ్మ, దారిల్లి వెంకటేశ్వర్లు, బుల్లెపోగు బోసి, చిలక రవికుమార్, వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో జుడీషియల్ కోర్ట్ ఢ రంప చోడవరంలో జిల్లా కోర్టు ఏర్పాటు కోసం ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు విజ్ఞప్తి.



జన సముద్రం న్యూస్ మార్చ్10 రామా వర్ఝుల.బ్యూరో చీఫ్

భద్రాచలం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలా బుజ్జి రెడ్డి గారిని కలిసి చింతూరు లో జుడిషియల్ కోర్టులి మరియు రంపచోడవరంలో జిల్లా కోర్టు ఏర్పాటు కొరకు చర్చించడం జరిగింది త్వరలో ముఖ్యమంత్రి గారిని కలిసి దీనిపై స్పష్టమైన హామీ తీసుకుందామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో భద్రాచలం సీనియర్ న్యాయమాది కొడాలి శ్రీనివాస్ ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎటపాక మాజీ మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్ ,భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర, న్యాయవాదులు విజ్జిగిరి రవితేజ , వలవల సురేష్ కుమార్, మొదలగువారు ఏపీఎస్టి కమిషన్ చైర్మన్ ను కలసి వివరించారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( మార్చి 10)

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గొల్ల పల్లి మండలం లొత్తునూరు గ్రామంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో కార్యక్రమానికి మాజీ మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా అందత్వ నివారణే లక్షంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు....

ఈ కార్యక్రమంలో హాజరై తాటిపాముల వినోద్ కుమార్ ఐజ వీజ లయన్స్ క్లబ్ జగిత్యాల్, వడ్లగట్ల శంకర అధ్యక్షులు, గుండేటి గంగాధర్ ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ఖమ్మంలో కవిత అరెస్టు.. హైదరాబాద్‌కు తరలింపు

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం: ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల భూదాన్ భూమిలో ఏళ్లుగా జీవిస్తున్న పేదలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బాధితులకు న్యాయం చేయాలంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ విశారదన్ మహారాజ్‌తో కలిసి ఆమె సోమవారం రాత్రి నుంచి నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు వారి దీక్షను అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. అరెస్ట్ చేసినా తన దీక్ష కొనసాగిస్తానని కవిత స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతానన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించాల్సిందేనని ప్రభాకర్‌రావును జస్టిస్ నాగరత్నతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేసినా, సాక్షులను ప్రభావితం చేసినా ముందస్తు బెయిల్ రద్దవుతుందని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లకూడదని పేర్కొంది.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

# స్త్రీ విద్యా విముక్తి ప్రదాత క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి

### బాల,బాలికలకు నోటు బుక్కులు పంపిణీ చేసిన.గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 10

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని రజాలిపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోత్ కిషన్ నాయక్ సారధ్యంలో పాఠశాల హెచ్ఎం చేపూరి వెంకన్న అధ్యక్షతన, క్రాంతి జ్యోతి స్త్రీ విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన గొప్ప త్యాగశీలి మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే, స్త్రీలకు విద్యతోపాటు స్వేచ్ఛ సమానత్వం కోసం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కోసం సతీసహగమనం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా మహిళా విముక్తి పోరాటాలు చేసిన విద్యా జ్యోతి గొప్ప సంఘసంస్కర్త అని కిషన్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ లక్ష్మణ్ నాయక్,దీప్తి, అంగన్వాడీ టీచర్ సుభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పలకలు,నోట్ పుస్తకాలు అందించారు.

# ఎల్‌పీజీ కొరతలేదు..

## ఉత్పత్తి 10 శాతం పెరిగింది:

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి.“ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ (×త్మీఖఅ-×ంత్మీఖవశ్రీ) ఘర్షణకు ముందువలే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు” అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి (వీబఎమ్ఖఱ)లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది

# చమురు ఆందోళన వేళ.. మోదీ కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

ఎల్‌పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో ప్రపంచ చమురు సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# యువ క్రికెటర్లకు ప్రేరణ

మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ పక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లోకరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బ్జడెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలకు రూ.1000 కోట్లు కేటాయించాలి






ఎల్కతుర్తి మార్చి 10 (జనసముద్రం)

తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 2026--27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు సబ్సిడీగా కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక (సహకార) సంఘాల అభివృద్ధి, సంక్షేమ సమాఖ్య రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (హైదరాబాద్) కు అనుబంధంగా ప్రాథమిక విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలు 1964 కేంద్ర, రాష్ట్ర సహకార చట్టం ప్రకారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో 11 నుంచి 15 మంది సభ్యులతో ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ పొందుతాయని తెలిపారు.అయితే గత ఒక సంవత్సరంగా కొత్త సొసైటీల రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని, ఆన్‌లైన్ సీసీజీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని వారు కోరారు.అలాగే విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పాలక మండలిని నియమించాలని, సొసైటీల ద్వారా విశ్వ బ్రాహ్మణులకు ఉపాధి, వృత్తిపరంగా ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.2023--24 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీ కార్పొరేషన్లకు అనుబంధంగా ఉన్న కోఆపరేటివ్ సొసైటీలకు ఒక్కొక్కటికి రూ.10 లక్షల సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు.కాబట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి 11 బీసీ కులాల ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించి సొసైటీలకు సబ్సిడీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోలోజు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాచనపల్లి కవిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచనపల్లి రజిత తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కారాదు -- జిల్లా కలెక్టర్ అంకిత్.






జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

జిల్లాలోని విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్తో కలిసి జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు, ఆర్‌సీవోలు, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా విద్యాసంస్థల్లో ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులదేనని స్పష్టం చేశారు. కలుషిత ఆహార ఘటనలపై కేవలం వంటవారు లేదా వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా స్థాయి అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇటీవల మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కలుషిత ఆహార ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కొందరు విద్యార్థినులు తమ తల్లిదండ్రులు ఇంటి నుండి తీసుకువచ్చిన బిర్యానీ, మాంసాహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైనట్లు వెల్లడైంది. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కమిటీ సభ్యులు ముందుగా వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన తరువాత మాత్రమే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనది, పరిశుభ్రమైనది, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం:దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- సామజికంగా, ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే సమాజం బాగుంటుంది
- మహిళలకు అవకాశం ఇస్తే ఏ రంగంలో అయినా రాణిస్తారు
- విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారు
- కాకతీయ రాజులను ఎదిరించిన సమ్మక్క సారలమ్మలే మనకు స్ఫూర్తి
- భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మే మనకు ఆదర్శం
- మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది







జన సముద్రం న్యూస్ మర్చి 10.దేవరకొండ. జిల్లా. నల్గొండ

దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సతీసమేతంగా కలిసి పాల్గొని, రిటైర్డ్ మహిళా ఉద్యోగుల ను శాలువాతో సత్కారించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న బాలు నాయక్

ఏ దేశంలో అయితే మహిళలకు సమానత్వం, సాధికారత లభిస్తుందో ఆ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ ఉద్యోగుల మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏ సమాజంలో అయితే మహిళలు సామజికంగా, ఆర్థికంగా ముందడుగు వేస్తారో ఆ సమాజం అభివృద్ధి చెందుంతుందని అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా మహిళలను గౌరవించాలని అనేక పోరాటాలు జరిగాయాని తెలిపారు. మన దేశంలో సావిత్రి భాయి పూలె, రాష్ట్రంలో దుర్గా భాయ్ దేశ్ ముఖ్ వంటి వారు మహిళలు బాలికల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని వెల్లడించారు. కాకతీయ రాజులకు ఎదురు తిరిగిన వీరవనితలు సమ్మక్క, సారలమ్మ లను స్ఫూర్తిగా తీసుకోవాలని, తన భూమిని కాపాడుకోవడం కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు అవకాశం ఇస్తే ఏదైనా సాధిస్తారని అన్నారు. మహిళా సాధికారతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరుమీదనే ఉన్నాయని అన్నారు. మహిళా సంక్షేమని ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి అనేక పథకాలు అందిస్తుందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ యూనిట్లు, పౌల్ట్రీ ఫామ్ లు, ఇతర చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని,విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారని తెలిపారు.

మహిళలు పారిశ్రామికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల అధ్యక్షులు టీ.నర్సింహా, కార్యదర్శి చంద్రమౌళి,రిటైర్డ్ ఉద్యోగులు, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చలో గన్ పార్క్ -- అమరులైన వీరులకు ఘనంగా నివాళులు



ఎల్కతుర్తి, మార్చి 10 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు “చలో గన్ పార్క్” కార్యక్రమంలో పాల్గొనడానికి హైదరాబాద్‌లోని గన్ పార్క్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు మనోహర్ మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యమంలో వారు చేసిన త్యాగాలు మరువలేనివని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి దయాకర్, కోదండరాం హాజరై అమరులకు నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర మంత్రి పొండం ప్రభాకర్ ప్రకటించిన విధంగా నెలరోజుల్లో కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశానికి వివిధ ఉద్యమకారుల యూనియన్ నాయకులు హాజరయ్యారు. అలాగే ఎల్కతుర్తి మండలం నుంచి ఉద్యమకారులు పుట్ట ప్రతాప్, జూపాక శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, మర్రి అమరేందర్, వంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్ గా నిలవాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్తులంతా కృషి చేయాలి**

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**కట్టకొమ్ము తండా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**

జన సముద్రం న్యూస్ మర్చి 10దేవరకొండ. జిల్లా నల్గొండ



దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి,తండాలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు సూచించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కట్టాకొమ్ము తండా రోల్ మోడల్ గా నిలవాలని పిలుపునిచ్చారు.

తండా పరిసరాల పరిశుభ్రతతో పాటు తండా సమస్యల పరిష్కారానికి అధికారులు,గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించడం జరిగింది.

# పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ సిరిపురం మధుకర్ మార్చి 10, 2026:

పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం రాజంపేట గ్రామంలో జిల్లా పశు సంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 100 శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ పారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అవసరమైన మందులను అందిస్తుందని, మంచిర్యాల జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రణాళికలను, లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి



ఆశ్రయం పొందుతున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, నర్సరీ లను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించాలని, నర్సరీలలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని ద్వారక గ్రామంలో గల షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన తీరు అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య బోధన చేయాలని, వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని గోదావరి నది తీరం సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వెల్గనూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించి



అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలానికి పరిశీలించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాబోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించి పల్లె దవాఖాన ను సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవసరమైన భూములను పరిశీలించి వివరాలతో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 10, 2026:

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే



విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబానికి పెద్దగా మహిళను గుర్తిస్తూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని, తద్వారా జిల్లాలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు పుట్టినప్పటి నుండి పెరిగే వరకు కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల



సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐ కె పి, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్య మహిళ పథకం ద్వారా మహిళలలో నెలకొన్న దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ దిశగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, తాత్కాలిక ఉపశమనం కాకుండా పూర్తి స్థాయిలో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్సు పంపిణీ


జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 11

ఎల్లమ్మ బండ డివిజన్ పరిధిలో పదోవ తరగతి పరీక్షలు జరగనున్న సందర్భంగా యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారు ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా మరియు శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతులమీదుగా పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ మరియు జామెంటరీ బాక్సలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పదోవ తరగతి పిల్లలు అందరు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకుని తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. పదోవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని పిల్లల సౌకర్యర్థం వారికి పరీక్షల కిట్లను అందించిన యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్




సభ్యులను అభినంచారు. ప్రవైట్ స్కూల్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉత్తమ విద్య అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, టీచర్ లకు, సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, గుడ్ల శ్రీనివాస్, సిహెచ్.భాస్కర్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఖలీమ్, యువ ఫర్ తెలంగాణ స్టేట్ కన్వినర్ గవ్వల భరత్ కుమార్, బి సి ఎస్ ఎఫ్ నేషనల్ సెక్రటరీ, యువ ఫర్ తెలంగాణ హైదరాబాద్ కన్వినర్ రుద్ర అభిరామ్ గౌడ్, వరల్డ్ మిషన్ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణ విజయవంతం చేయాలి,





**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 10, 2026: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీన మొదలై మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో వారు నిర్వర్తించవలసిన విధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణలో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన ప్రజలకు అదే విధంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేయాలని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక , రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్ ౘ మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించాలని తెలిపారు. సులభంగా అర్థమయ్యే రీతిలో మాస్టర్ ట్రైనర్ల సహాయంతో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, పారిశుద్ధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ- ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు క్రియశీలక సభ్యత్వము ఒక భరోసా జనసేన పార్టీ ముఖ్య నాయకులు :కోర్ర చందు నాయక్

జన సముద్రం న్యూస్ మర్చి 10. దేవరకొండ. జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణం కోర్రతండ గ్రామపంచాయతీలో ఈరోజు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం స్టాల్ ఏర్పాటుచేసి మారుమూలలో తండాలో ఉన్న ప్రజలకు సభ్యత్వం గురించి వివరించడం వలన పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానంతో సభ్యతము ప్రతి ఒక్కరు తీసుకోవడం



జరిగింది ఈ సభ్యతము 400 రూపాయలతో సభ్యత్వం తీసుకొని ఏదైనా ప్రమాదంలో దెబ్బలు తగిలితే 50వేలు పైన కాలు చేతులు కోల్పోయిన వారికి రెండు లక్షలు సహజ మరణం లక్ష రూపాయలు ప్రమాదంతో మరణిస్తే 5 లక్షల రూపాయలు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఒక భరోసా నివ్వడం గొప్ప విషయం ప్రతి ఒక్క కార్యకర్తకు కాపాడుకోవడం వారికి భరోసా ఇవ్వడం మంచి ఆలోచన పవన్ కళ్యాణ్ ది అని ప్రజలు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో కోర్రతండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత పిఈటి శ్రీధర్ రెడ్డి ద్వాదశ దినకర్మ

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత పి ఈ టీ కీ.శే. కల్లు శ్రీధర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హోటల్‌లో నిర్వహించారు..ఈ కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కీ.శే.శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పోలేపల్లి ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు సుక్జీవన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల కార్యాచరణపై సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ -- ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జన సముద్రం న్యూస్ మార్చి 10 రామావరఝ ల బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం కోసం కొత్తగూడెం క్లబ్‌లో చేపడుతున్న ఏర్పాట్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం పరిశీలించారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్‌లోని సమావేశ మందిరాన్ని, సిట్టింగ్ సామర్థ్యాన్ని, భోజన ఏర్పాట్లకు కేటాయించిన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధుల సౌకర్యార్థం సభా ప్రాంగణంలో సరిపడా సిట్టింగ్‌ను మండలాల వారీగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై




ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే విధంగా సభా ప్రాంగణాన్ని ఫ్లెక్సీలతో అలంకరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం నిర్వహించే ప్రాంగణాన్ని ఫైర్ సేఫ్టీ అధికారులు ముందుగా పరిశీలించి ధ్రువీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణకు తగిన చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన శిక్షణ సామగ్రిని ముందుగానే సిద్ధం చేయాలని, కార్యక్రమం నిర్వహణ కోసం ఎల్‌ఈడి స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్ వంటి సాంకేతిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్ ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే శిక్షణకు హాజరయ్యే ప్రజాప్రతినిధులందరికీ భోజన ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు తెలిపారు. శిక్షణ శిబిరం వద్ద అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్‌తో పాటు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన మాస్టర్ ట్రైనర్లు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, నిధుల సమర్థ వినియోగం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణ అమలు విధానం తదితర అంశాలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య,డీపీఓ సుధీర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాల జన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఘనంగా వర్ధంతి వేడుకలు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలో మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ మంగళవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టి సురేష్ మాట్లాడుతూ. బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించిన మహానీయురాలు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన తొలి తరం పోరాట యోధురాలు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు. సంఘసంస్కర్త రచయిత సావిత్రిబాయి పూలే. ఆడది ఇంటిదగ్గర ఉండాలి తప్ప బడిలో పుస్తకాలు పట్టుకోకూడద నే క్రూర బలంగా అమలు జరుగుతున్న. నాటి



కాలంలో తన భర్త జ్యోతి రాజు పూలే ప్రోత్సాహంతో. ఆడపిల్లలు చదువు కోసం ఆనాడు. సనాతన సంప్రదాయ వాదులతో. హోరా హోరీగా పోరాడి తన లక్ష్యాన్ని సహకారం చేసుకున్న మహోన్నత శ్రీ మూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి. ఆ మహాతల్లి తన జీవిత కాలంలో సనాతన వాదనను ఎదిరించి తాను స్వయంగా 17 విద్యా సంస్థలను నేల కుల్పీ. ఆడపిల్లలకు చదువును సాధారణం చేసింది ఆమె తన జీవిత పర్యాంతం ఆడపిల్లల చదువు కోసం ఇతర సామాజిక సేవల కోసం విశేషంగా కృషి చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి. ఈనాడు మహిళలు అనేక రంగంలో గొప్పగా రాణిస్తున్నారు అంటే దానికి కారణం ఆనాడు ఆ మహాతల్లి చేసిన త్యాగ ఫలితమే. భారత దేశంలో నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి అనే వాస్తవాన్ని అందరికీ తెలియ చేద్దాం మనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ధ్రువకుమార్ కుమార్. చెట్టి మల్లేష్. మనోజ్. కరక పెల్లి డేవిడ్. గుణికంటి రవి. ఉండేటి రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# జన అధ్యయనాలపై సర్టిఫికేట్ కోర్సు -- ప్రవేశాలు ప్రారంభం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి19 :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ట్రైబల్ స్టడీస్" ను ఈ నెల మార్చి 16, 2026 నుండి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కోర్సుకు మార్చి 10 నుండి 16 వరకు ప్రవేశాలు తీసుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కోర్సు ద్వారా గిరిజన సమాజాల చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన



కల్పించనున్నారు. గిరిజన అధ్యయనాలపై ఆసక్తి ఉన్న వారికి ఈ కోర్సు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మరియు డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ కోర్సుకు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు త్వరగా నమోదు చేసుకోవాలని ఆర్థిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆర్. గోపాల్ కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమం ఆఫ్లైన్ మరియు ఆన్‌లైన్ (హైబ్రిడ్) విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కోర్సు వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నరేందర్ రెడ్డి, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. గోపాల్ కృష్ణ, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కే. రాజయ్య, రాజనీతి శాస్త్రం అధ్యాపకులు ఎం. కనకలక్ష్మి సంయుక్తంగా వెల్లడించారు.

# ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రగతి వైపు అడుగులు వేస్తుంది

**●కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

రంగారెడ్డి జిల్లా గట్టుప్పలపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను ప్రారంభించిన, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. త్వరలోనే తలకొండపల్లి మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తున్నాను అని చెప్పినారు, మరియు మండలానికి రెండు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్



మంజూరు చేయిస్తున్నాను అని చెప్పినారురాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ,ఆరోగ్యం, యువత, క్రీడలు విద్య ,పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,పర్యావరణం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. మండలంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేడ్ పాఠశాల పనులను పరిశీలించారుప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్వో, ఎమ్మార్వో ఎంపీడీవో డాక్టర్లు సైదమ్మ, స్నేహ, స్థానిక సర్పంచులు జనుకుంట చంద్రశేఖర్ కటికల శేఖర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి . సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు సి వెంకట్ రెడ్డి, ఎండి అజీమ్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా.."ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 5వ వార్డులో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్ల పొదలను తొలగించి రోడ్లును శుభ్రపరచి, స్థానిక ప్రజలకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఏ యం చారీ, గుండ్ల వెంకటేశ్వర్లు (జీ వి), బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, కంగాల మనోహర్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు...






**- మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో**

**- బుర్ర మహేందర్ ముదిరాజ్ పర్యవేక్షణలో**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన సముద్రం దినపత్రిక మార్చి 10 ఉప్పల్ ఇంచార్జ్:-**

ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతపూర్ డివిజన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి మల్లయ్య, జగదీష్, సురేష్, మల్లేష్ యాదవ్ అలివేలు మంగ, నరసింహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సంఘం అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లుకు బర్త్‌డే శుభాకాంక్షలు

**●శుభాకాంక్షలు తెలిపిన ఆరెకుల సంఘ నాయకులు**

**ఎల్కతుర్తి మార్చి 10 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు, అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లుకు జిల్లా, మండల, గ్రామ స్థాయి ఆరెకుల బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా సమాజ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ రైతు రక్షణ



సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ఎల్కతుర్తి మండల ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు, మండల ప్రధాన కార్యదర్శి హింగే రవీందర్, మండల ఉపాధ్యక్షులు ఎనకమూరి బిక్షపతి, బూర్గుల ఫిరోజి, సహాయ కార్యదర్శులు వరికిల కృష్ణ, హింగే రమేష్, కరెట్ల పెల్లి రమేష్, ఇరువాలా శంకర్, అలాగే ఆరేపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**●పదవ తరగతి దశ**

**●విద్యార్థుల జీవితానికి ఒక కీలక మలుపు దశ**

**●ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 10 మార్చి**

జమ్మికుంట స్టేషన్ (బాలురు) ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.




ఇట్టి సమావేశంలో 10వ తరగతి విద్యార్థులతో 9వ తరగతి విద్యార్థులకు ఉన్న తీపి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు షేర్ చేసుకోవడం జరిగింది.

ఇట్టి వీడ్కోలు సమావే సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా బాదం సురేష్ బాబు మాట్లాడుతూ

పదవ తరగతి దశ జీవితానికి ఒక కీలక మలుపు దశ అని విద్యార్థులకు హితోపదేశం చేశారు.

మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరై వంద శాతం ఉత్తీర్ణత కావాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠితలు తీసుకురావాలని సూచించారు.

ఇట్టి వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక జమ్మికుంట మండల ఇన్ చార్జి విద్యా శాఖ అధికారిణి మంథని హేమలత హాజరై విద్యార్థులు అందరూ తాము ఎంచుకున్న రంగంలో ఆరితేరి తమ జీవితానికి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.

అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య తోనే సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితాన్ని ఆనందమయంగా గడపాలని సూచించారు.

తదనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో వీడ్కోలు సమావేశం ముగిసింది.

ఈ వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం

**●రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం**

ఎల్కతుర్తి మార్చి 10 (జనసముద్రం)





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలోగ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం పై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ విద్య, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి పోలీస్ రవాణా తదితర శాఖల అధికారులతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు ఆయా శాఖల ద్వారా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన సామర్థవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. 10 ముఖ్య అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తిచేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంతమంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని వారు వెంటనే మార్కింగ్ చేసుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచులు గృహ నిర్మాణ శాఖ ఏఈలు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్ లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అదేవిధంగా 2026 , 27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో విద్యా ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు ఉప సర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు 99 రోజులపాటు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు అమలు విధానాలను జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి వివరించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ ఈ చలమారెడ్డి, డి ఈ గాయత్రి, డీఈవో గిరి రాజు గౌడ్, డిఆర్డిఓ మేన శీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, రవాణా శాఖ డిటిసి సురేష్ రెడ్డి, కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి, తదితరులు వివిధ గ్రామాల సర్పంచులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి లో జెండర్ రిసోర్స్ భవనం ప్రారంభం అనంతరం ఎల్కతుర్తి లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే ఉద్దేశంతో మహిళ సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత పనులు.






జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,మార్చి 10.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీల్లో పరిశుభ్రత పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాలను శుభ్రంగా ఉంచే దిశగా సర్పంచులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్తను తొలగించడం, మురుగునీటి కాలువలను శుభ్రం చేయించడం వంటి పనులను సర్పంచులు పర్యవేక్షిస్తూ నిర్వహిస్తున్నారు. అలాగే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్ర గ్రామాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచులు స్వయంగా పనులను పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు సూచిస్తూ గ్రామస్థుల సహకారం కోరుతున్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని సర్పంచులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి గ్రామస్థులు కూడా సహకరించాలని కోరారు.

# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే పాయం ను కలిసిన సర్పంచ్ అరిగెల అలివేలు .

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి మార్చి 10.

**- సమస్యల పరిష్కారానికై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని గ్రామ అభివృద్ధి, స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో పినపాక సర్పంచ్ అలివేలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వివరించగా స్పందించిన ఎమ్మెల్యే పాయం సంబంధిత అధికారులతో చరవాణి లో మాట్లాడి సత్వరమే ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ పునః ప్రారంభించాలనీ, గ్రామం లో విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మాణం, నూతన గిరిజన బాలుర వసతి గృహం ఏర్పాటు, బీసి బాలుర వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడ, వంటి సమస్యలు విన్నవించి, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు దారుల అప్లికేషన్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉప-సర్పంచ్ బోడ తిరుపతయ్య, సీనియర్ నాయకులు గొట్టేముక్కల స్వతంత్ర రెడ్డి, మహమ్మద్ యాకుబ్, యూత్ నాయకులు కోడిరెక్కల సాయికుమార్, తోకల సాయికుమార్, ఆత్మకూరి సతీష్, కోడిరెక్కల ప్రవీణ్, కొమ్మినేని మహేష్, సోంపెల్లి సాయి, సోంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లిలో కమ్యూనిటీ సోక్ పిట్ శంకుస్థాపన: పారిశుధ్య మెరుగుదలే లక్ష్యం

జనసముద్రం న్యూస్, మార్చి 10:






రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం మరియు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామ పంచాయతీ కీలక అడుగు వేసింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ సోక్ పిట్ పనులకు గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య శంకుస్థాపన చేశారు. సర్పంచ్ మంగళరం యాదయ్య మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం గ్రామాల్లో అభివృద్ధి విప్లవాన్ని తీసుకువస్తోందని కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుధ్య పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సోక్ పిట్ వల్ల కలిగే ప్రయోజనాలు నీటి నిల్వ నివారణ గ్రామాల్లో నిల్వ ఉండే మురుగు నీరు నేరుగా భూమిలోకి ఇంకిపోతుంది. ఆరోగ్య రక్షణ దోమల వృద్ధిని అరికట్టడం ద్వారా వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది. వృథా నీరు భూమిలోకి చేరడం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుంది. దుర్వాసన లేని, స్వచ్ఛమైన వాతావరణం నెలకొంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప్ప సర్పంచ్ నిరంజన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు రవీందర్, మల్లేష్, జీవన్, గ్రామ నాయకులు శ్రీకాంత్, భాను కుమార్, ప్రవీణ్ గౌడ్, నవీన్, గణేష్, దయాకర్ రెడ్డి, మహేందర్, సంపత్, రమేష్, యాదయ్య మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ చేపడుతున్న ప్రతీ కార్యక్రమానికి ప్రజలు సహకరించి, నక్కలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# గొల్ల కురుమల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసిన జిఎంపిఎస్ జిల్లా కమిటీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ 10



మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మురళి నాయక్ ను కలిసి గొర్రెల మేకల సంఘం దారులు పలు డిమాండ్లతోటి వినతిపత్రం ఇస్తు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో 10వెల కోట్లు కేటాయించాలనికర్ణాటక తరహాలో గొర్రెల కాపరులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి నగదు బదిలీ ఏర్పాటు చేయాలి గొర్రెలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ప్రతిమూడు నెలలకు ఒకసారి నాణ్యమైన నట్టలమందు ఉచితంగా తాగించాలి ప్రతి గ్రామంలో సామూహిక గొర్రెల షెడ్డులు నిర్మాణం చేసి ఇవ్వాలి నీటి తొట్లు నిర్మించాలి సబ్సిడీ మీద జీవాలకు దాణా గడ్డి గింజలు సరపర చేయాలి ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు 5000 పింఛన్ మంజూరు చేయాలిప్రమాదం ద్వారా చనిపోయిన గొర్రెలకు 10 లక్షల సబ్సిడీ ఇవ్వాలి వారు మాట్లాడారు సానుకూలంగా స్పందించన ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ గొర్రెల కాపరులను కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్ని రకాలుగా హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో గొర్రెల మేకల సంఘం జిల్లా నాయకులు గంద్రకోటి కూమార్,చిత్తారి సోమన్న,ఎడ్ల శ్రీను,అమడగని రఘు, వెర్పులా రాజు ,తదితరులు పాల్గొన్నారు

# పినపాక, తోగ్గూడెం గ్రామ పంచాయతీల సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసిన సర్పంచులు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



పినపాక మండలంలోని పినపాక ,తోగ్గూడెం గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు సమస్యలపై గ్రామ ప్రతినిధులు, నాయకులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న అభివృద్ధి సమస్యలు, మౌలిక వసతుల విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం , పినపాక సర్పంచ్ అరిగేల అలివేలు , ఉపసర్పంచ్ బోడ తిరుపతయ్య , తోగ్గూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ అచ్చా నవీన్, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఆరె నవీన్ , స్వతంత్ర రెడ్డి , చిట్టీమల్ల సతీష్ , దొంకనా సాంబశివరావు , కొంపెల్లి మల్లేష్ , పొన్నం వీరయ్య , కోడిరెక్కల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కు ఉచిత టీకాలు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, మంగళవారం, మార్చి 10 :-



మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 96 పశువులకు టీకాలు వేశారు. రైతులు తమ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్వేష్, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, పశు సంవర్ధిక శాఖ సిబ్బంది నాగేంద్ర, రవి కృష్ణ, వెంకటనారాయణ, శ్రీకాంత్, త్రివేణి, మరిది శేషు, అంతోటి శీను, షేక్ నాగుల్ మీరా, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ కోచ్ లింగయ్య కు ఆర్థిక సాయం

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, మంగళవారం, మార్చి 10 :-

బోనకల్ మండలం లోని ముష్టికుంట గ్రామానికి చెందిన బాల్ బ్యాట్మెంటన్ కోచ్ లింగయ్య కు ఆరోగ్యం లేదు కనుక గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ?5000, పిసిసి సభ్యుడు పైడిపల్లి కిషోర్ కుమార్ 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు బోయినపల్లి వెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, షేక్ చాంద్, బోయినపల్లి మురళి, సంఘపు శీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడి స్కూల్లో జరిగిన సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దొడ్డా చందు



**జనసముద్రం న్యూస్, మాచర్ల, మార్చి 10:**
పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ లోని 25 వ వార్డు లో గల అంగన్వాడీ స్కూల్ లో సరుకుల పంపిణి ఎలా జరుగుతుందో చేక్ చేసి, గర్భిణీలకు 25వ ఇంఛార్జ్ దొడ్డా చంద్రశేఖర్ (చందు) పాలు, గుడ్లు ఇతర సరుకులు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు సిద్ద బత్తిన.నాగలక్ష్మి, దాసరి.శిరీష, అంగన్వాడీ టీచర్ రాధా రాణి, ఆయా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కోతుల వాగు ను ఇరిగేషన్ శాఖ అధికారులతో సందర్శించిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని.







**మైలవరం మార్చి 10: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం చిన నందిగామ గ్రామ రైతులు ఇటీవల మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని గారిని కలిసి కోతుల వాగు ను అభివృద్ధి పరచి చిన్న నందిగామ తో పాటు కోడూరు గ్రామ పరిధిలోని వెయ్యి ఎకరాల ఆయకట్టు రైతులకు నీటి ఎద్దడి ఇబ్బందులు లేకుండా నూతనంగా పంపు హౌస్ నిర్మాణం చేయాలని కొరారు, ఈ ప్రతిపాదనను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనలతో డైరెక్టర్ ఇందిరా ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు,

ఈరోజు ఉదయం కోతుల వాగును డీఈ చెన్నారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్ డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని పరిశీలించి నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో త్వరలోనే నూతన పంపు హౌస్ నిర్మాణం చేపడతామని భరోసా ఇచ్చారు,
ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ధనేకుల బుల్లిబాబు కోయ పాపారావు , రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

## బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు డిమాండ్.



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 10,**
చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి సావిత్రిబాయి పూలే కలలుగన్న మహిళ సాధికారిక సాధ్యం కావాలంటే సప్తసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెరగాలని బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు కోరారు స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర జరిగిన సావిత్రిబాయి పూలే,,129 వర్ధంతి కార్యక్రమంలో దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకువచ్చిన ఆ చట్టాలన్నీ 2019 నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం చెప్పటం హాస్యాస్పదమని తెలిపారు మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లకు కల్పించకపోవడం బీసీల పట్ల ఆ పార్టీల వైఖరి తెలుపుతుంది అని అన్నారు రిజర్వేషన్లకు అతీతంగా రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం స్థానాలే ఇవ్వాలని అన్నారు బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికిన రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని అన్నారు సిపిఐ నాయకులు ఆంజనేయరాజు మాట్లాడుతూ బీసీ బాలికల గురుకుల పాఠశాలలకు సావిత్రిబాయి పూలే గురుకుల పాఠశాలలుగా పేరు పెట్టాలని కోరారు ప్రభుత్వం వారు తల్లికి వందనం పథకానికి సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలని కోరారు
ఈ యొక్క కార్యక్రమానికి చిటికిన బాలగంగాధర్ తిలక్ వీసం రంగా దాస రోజు జయ శేఖర్ రేపల్లె సత్యనారాయణ జల్లపల్లి రాంబాబు గొలిశెట్టి సూర్యచంద్రన్ అంగడాల గంగాధరరావు కామేశ్వరరావు మారిశెట్టి శ్రీను మద్దిబోయిన శ్రీను తదితరులు గున్నేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# ఆంజినేయులు మనవడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి






**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 10**
అన్నమయ్య జిల్లా రాయచోటి పాత గొల్ల పల్లె కు చెందిన ఆంజినేయులు మనవడి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీడైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, చిన్నరెడ్డెయ్య, రిటైర్డ్ వీఆర్వో రంగారెడ్డి, చిర్ల సుధాకర్ యాదవ్,సుగవాసి పాలకొండ్రాయుడు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మావుళ్ళమ్మను దర్శించుకున్న రుడా చైర్మన్ బొడ్డు



**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 10/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం గ్రామ దేవత శ్రీ మావుళ్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెద్దం తిమ్మారావు, కాంద్రు శేఖర్, వలవల రాజా, పెందుర్తి అచ్చుయ్య, సంగన చినపోశయ్య, ఓబులినేని కృష్ణ చైతన్య, కొండ్రపు ముత్యాలు, పెందుర్తి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ కాలంలో సబ్జా గింజలతో రక్షణ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి





**( జనసముద్రం)( నాయక్ (రాజుపాలెం)**
తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెలలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో.. సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తీవ్రమైన ఎండలు, వేడి గాలుల కారణంగా వడదెబ్బ , డీహైడ్రేషన్, నీరసం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో శరీరాన్ని లోపలి నుండి చల్లబరిచే సహజ సిద్ధమైన మార్గాలపై ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ కీలక సూచనలు చేస్తున్నారు.శరీరానికి సబ్జా రక్షణ కవచం: వేసవిలో మన శరీరం చెమట రూపంలో నీటిని, ఖనిజ లవణాలను వేగంగా కోల్పోతుంది. దీనివల్ల తలతిరుగుడు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటికి చెక్ పెట్టాలంటే మన వంటింట్లో దొరికే సబ్జా గింజలు అత్యుత్తమ పరిష్కారమని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి చెబుతున్నారు.
అద్భుత ప్రయోజనాలు: సబ్జా గింజలకు శరీరాన్ని తక్షణమే చల్లబరిచే గుణం ఉంది. ఇవి శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచి, వడదెబ్బ తగలకుండా కాపాడతాయి. ఈ గింజలు నీటిని పీల్చుకుని జెల్ లాగా మారతాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా ఉంటుంది.

**జీర్ణక్రియ మెరుగు:** వీటిలో ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల మలబద్ధకం తగ్గుతుంది. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సబ్జాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఐరన్ శరీర రోగనిరోధక శక్తిని పెంచి, వేసవిలో వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**గుమ్మడి గింజలు:** సబ్జాతో పాటు గుమ్మడి గింజలను కూడా ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ఉండే మెగ్నీషియం, కాల్షియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యానికి, ఎముకల పుష్టికి ఎంతో మేలు చేస్తాయి. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇవి పర్ఫెక్ట్ స్నాక్.

**ఎలా తీసుకోవాలి:** ఆరోగ్యంగా ఉండటానికి సబ్జా నీటిని తయారు చేసుకునే విధానం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ సబ్జా గింజలను వేసి..10 నుండి 15 నిమిషాల పాటు నానబెట్టాలి. ఈ నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె లేదా పటిక బెల్లం కలుపుకుని తాగవచ్చు. కృత్రిమ కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లి ఆరోగ్యం పాడుచేసుకోవడం కంటే.. ప్రకృతి ప్రసాదించిన ఈ సబ్జా గింజలను అలవాటు చేసుకోవడం మేలని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి సూచిస్తున్నారు.

# కోట్లు నేతలకి-పాట్లు ప్రజలకి

## కొయ్యలగూడెం మండలం బోడిగూడెం సమీపంలోని వ్యవసాయ పొలంలో రైతుల సాధక బాధలు వింటున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు.



**జనసముద్రం న్యూస్, మార్చి 10, కొయ్యలగూడెం మండల రిపోర్టర్,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో దగా ప్రభుత్వాల పాలన కోట్లు నేతలకి, పాట్లు ప్రజలకి అనే రీతిలో ఉందని పోలవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి తెల్లం బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం బోడిగూడెం, మంగపతి దేవిపేట పంచాయతీ పరిధిలోని వ్యవసాయ భూములను ఆయన వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సోమరాజుతో కలిసి పరిశీలించారు.

నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేస్తే వేలాది కోట్ల రూపాయలనుకాంట్రాక్టులరూపంలో చేజిక్కించు కునేందుకు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు ద్వయం ప్రణాళికలు సిద్ధం చేశారన్నారన్నారు. వీరికి అధికార గణం

వందిమాగదులుగా మారి రైతుల భూములను దోచుకునేందుకు సిద్ధం అయ్యారన్నారు. దాదాపు 1500 ఎకరాలు వ్యవసాయ భూములు నేవీ ఆయుధ డిపో కర్మాగారానికి ఇవ్వడం వలన రెండువేల మందికి పైగా రైతాంగానికి పరోక్షంగా ఇరవై వేల మందికి జీవనోపాధి పోతుంది అన్నారు. సుమారు రెండు నెలలుగా రైతాంగం చేస్తున్న ఆందోళనకు వారికి మద్దతుగా నిలుస్తున్న ప్రజలకు ప్రభుత్వం స్పష్టమైన జవాబు ఇవ్వకపోవడం అనుమానాలకు తావునిస్తోంది అన్నారు. ఎంపీ ఎమ్మెల్యేలు గ్రామాలలో దళారులను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో రెవెన్యూ కార్యాలయాల వద్ద రైతుల భూములను నిబంధనలకు విరుద్ధంగా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. రైతుల వ్యవసాయ క్షేత్రాలలోకి వెళ్లి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాత్రం ఆయుధ డిపో నిర్మాణానికి 90 శాతం రైతులు అనుకూలంగా ఉన్నారని అంటుంటే కనీసం 9 శాతం మంది కూడా భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరు అనేది వైఎస్ఆర్సిపి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్పష్టం అయింది అన్నారు. ఆయుధ డిపో ఏర్పాటు రైతులనే కాక భవిష్యత్తులో పరిసర గ్రామాలు సైతం కనుమరుగు అవుతాయనే ప్రచారం ప్రజలలో భయాందోళనకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే డిపో నిర్మాణ అంశాన్ని నిలిపివేయాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి గంటా శ్రీనివాస్, సర్పంచ్ కడకట్ల గడ్డియ్య, వైఎస్ఆర్సిపి రైతు విభాగం నాయకులు బరకాల బాబురావు, సంసాని కిషోర్, జక్కు గోపాలం, చిక్కల దుర్గప్రసాద్ ఏలేటి చంద్రం, గల్లా సుబ్బారావు, చిడిపిరవి, పూలపల్లి రవి, ఎకుల శ్రీను, మోపిదేవి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది తర్వాత సిపిఐ ఎంఎల్ నూతన మండల కమిటీ: పలివెల వీరబాబు



**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 10/జనసముద్రం న్యూస్ :**
స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మంగళవారం కీలక ప్రకటన చేశారు. గత మూడేళ్లుగా ఉన్న సీతానగరం మండల కార్యవర్గాన్ని రద్దు చేశామని, ఉగాది తర్వాత నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.
కొత్త కమిటీ ఏర్పడిన వెంటనే భూ పోరాటాలను ఉధృతం చేస్తామని, ధరల పెరుగుదలపై నిరసనలు చేపడతామని ప్రకటించారు. మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీని, కొత్త పెన్షన్ల నమోదును ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కార్పొరేషన్ లోన్లు, పేదల ఇళ్ల నిర్మాణాల విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసమే మాట్లాడుతున్నారని, పేదల సమస్యలను అసెంబ్లీలో ఎవరూ పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం జిల్లాల్లోని ప్రతి మండలం నుండి పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తారని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఓటుకు అమ్ముడుపోకుండా, నిబద్ధత కలిగిన నాయకులను ఎన్నుకోవాలని వీరబాబు ప్రజలను కోరారు.

# సీతానగరం మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 10/జనసముద్రం న్యూస్ :**
రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు వారి నివాసాల వద్దే అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆమె, అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన 13 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 5,41,586 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మిర్తిపాడు గ్రామానికి చెందిన కొరారి సత్య సాయి కుమారి (రూ. 81,345), పంతం సుగుణ (రూ. 23,400), రఘుదేవపురం గ్రామానికి చెందిన నీలం శెట్టి రాఘవ (రూ. 34,214), పిచుకుల ప్రభాకర్ రావు (రూ. 30,786), పిసిని మహాలక్ష్మి (రూ. 16,000), పదిలం వెంకటేష్ (రూ. 57,816), కోడెబత్తుల దుర్గాప్రసాద్-పురుషోత్తపట్నం (రూ. 22,000), నాగంపల్లి గ్రామానికి చెందిన చిక్కాల నరసింహులు (రూ. 56,310), గూడె రాములు (రూ. 68,776), కూనవరం గ్రామానికి చెందిన పాలచర్ల సూర్య శ్రావణి కుమారి (రూ. 31,278), పోతుల తాతీలు (రూ. 29,816) లబ్ధిదారులకు వెంకటలక్ష్మి చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, గెద్దాడ త్రిమూర్తులు,కొండాటిసత్యనారాయణ,దార్లవీరబ్రహ్మం కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త నిర్వహణపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 10**
మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం శీత్లాతండా గ్రామం తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన ప్రోగ్రాంలో భాగంగా ఘన వ్యర్థాల వేరు చేయు విధానంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే శీత్లాతండా లో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారు. తడి ,పొడి చెత్త వేరు చేయడం కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని, టి. ఎన్. జి. సి కోఆర్డినేటర్ సూర్య కిరణ్ మరియు ఎస్ .బి .ఎన్ .జి కోఆర్డినేటర్ సిహెచ్ రవికుమార్, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచిస్తూనే తడి చెత్తను పొడి చెత్తను తమ దైనందిన జీవితంలో అనుసరిస్తూ ముందుకెళ్లాలని వివరించారు.శీత్లా తండా గ్రామ సర్పంచ్ కళావతి కమ్లి బావ్ సింగ్ హాజరై తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయాలో మన దైనందిన జీవితంలో దానిని ఏ విధంగా అనువదించుకోవాలో వివరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి హరి రమేష్ రెడ్డి ఏపీఓ బండారి శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ నరేష్ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు సీనియర్ అసిస్టెంట్ కే సందీప్ , మరియు విద్యార్థిని విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు మొదలైన వారు పాల్గొన్నారు.

# సీతానగరం పీహెచ్‌సీలో వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల, రూడా చైర్మన్ బొడ్డు





**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 10/జనసముద్రం న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 14 ఏళ్ల బాలికలకు క్యాన్సర్ నివారణ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో వచ్చే క్యాన్సర్‌ను ఆదిలోనే అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, బాలికల భవిష్యత్తు ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏవీకే చైతన్య, ఎంపీపీ జోత్స్న, ఎంపీడీవో భారతి, మట్ట వెంకటేశ్వరరావు, రాపాక వెంకటలక్ష్మి,గెడ్డం తిమ్మారావు, పెందుర్తి అచ్చయ్య, వలవల రాజా, సంగన చినపోశయ్య,కాంద్రుచంద్రశేఖర్,తదితరులుపాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ఆకస్మిక తనిఖీ మండల విద్యాశాఖ అధికారి రెడ్డయ్య



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్ 10**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె 02 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం భోజనాలు నాణ్యత ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను నాణ్యమైన భోజనాలు అందిస్తున్నట్లు పాఠశాల పరిశుభ్రత మంచిగా ఉన్నట్లు ఆకస్మిక తనిఖీలలో ప్రత్యేకంగా గుర్తించారు వంట ఏజెన్సీ పెంచలమ్మ వారు నాణ్యమైన భోజనాలను వడ్డిస్తున్నట్లు పాఠశాల ఆయా చంద్రమ్మ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు ఆకస్మిక తనిఖీలలో గుర్తించిన మండల విద్యాశాఖ అధికారి రెడ్డయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవిత్ర తో కలిసి వంట ఏజెన్సీ పెంచలమ్మ వారిని మరియు ఆయా చంద్రమ్మ వారిని ప్రత్యేకంగా అభినందించారు ప్రత్యేకంగా తనిఖీలను గుర్తించిన పత్రికారంగానికి వివరణ ఇస్తూ మండల విద్యాశాఖ అధికారి మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

# రేపు ఘనంగా జరగనున్న ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ జాతర





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 10:** ఈ నెల 12న ఒంటిమిట్టలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర ఘనంగా జరపడానికి నిర్వాహకులు భారీ ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి నుంచి ప్రధాన పురవీధులను విద్యుత్ దీపాలతో దేవతామూర్తుల ఆర్టిలతో శోభాయమానంగా అలంకరించారు.

గురువారం వేకువ జాబ్ నుండి గంగమ్మ తల్లి వద్ద కోళ్లు జంతుబల్లులు ఇవ్వనున్నారు గంగ జాతరను భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కయా కర్పూరం అమ్మవారిపించి మొక్కలు తీర్చుకొనున్నారు ఒంటిమిట్ట గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు

# 19న చిన్న వెంకన్న క్షేత్రంలో ఉగాది ఉత్సవం.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 10 ,**
**ద్వారకా తిరుమల. ఏలూరు జిల్లా**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 20న పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉగాది ఉత్సవము 20వ తారీకున నిర్ణయించారు. కానీ ఉగాది ఉత్సవము ఆరోజు సూర్యోదయమునకు పాడ్యమి లేని కారణంగా 19వ తారీకున అమావాస్య ఉన్నాను. ఆ రోజునే ఉగాది ఉత్సవమును నిర్వహించవలసినదిగా పంచాంగ కర్తలు నిర్ణయించారు. కాబట్టి భక్తులు గమనించి గురువారం

రోజుననే అమావాస్య అయినను ఉగాది ఉత్సవమును నిర్వహించడమైనదని ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఉభయ దేవేరులతో శ్రీవారు ఆలయం నుంచి వెండి శేష




శ్రీవారి ఉగాది మండపం.

వాహనంపై ఊరేగింపుగా మండపం వద్దకు వెళ్తారు. అనంతరం ఆలయ అర్చకులు పండితులు పంచాంగ శ్రవణం, పండిత సత్కారం, స్వామివారికి భూరి విరాళాలు ఇచ్చిన దాతలకు దేవస్థానం వారు సన్మానం జరుగుతుందన్నారు. భక్తులు , గ్రామస్తులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈవో కోరారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి“




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ మార్చి 10**

మహబూబాబాద్ లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ.. మహిళల హక్కుల కోసం, స్త్రీ విద్య కోసం, సమానత్వం కోసం, అస్పృశ్యత లేని సమాజం కోసం ,అహర్నిశలు కృషి చేసిన భారత దేశ తొలితరం ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు . స్త్రీ విద్య కోసం పాటుపడుతూ అనేక పాఠశాలలను నెలకొల్పి ,స్త్రీలను, వితంతువులను చేరదీసి వారిని తీర్చిదిద్దిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల సమాజాన్ని వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలను నిర్వహిస్తూ, ఎన్ని అవమానాలను ఎదుర్కొన్న మొక్కవోని ధైర్యంతో జ్యోతిబాపూలే మార్గదర్శకత్వంలో సమాజానికి ఎంతో సేవ చేశారని... ఆమె చూపిన మార్గంలో విద్యార్థులందరూ నడవాలని ఒక నూతన సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్, కుమార్, జె స్వాతి, సాదిక్ అలీ, రియాజ్, కిరణ్ కుమార్, సురేందర్, సరిత, భార్గవి, స్వరూప, సృజన, శ్రవణ్ కుమార్ ,బుడమ రవి, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ బ్యాగుల పంపిణీ

## స్టార్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో 26వ వార్షికోత్సవ సేవా కార్యక్రమం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 10:** రంజాన్ మాసం పుణ్య సందర్భంగా ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించే సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్టార్ క్రికెట్ టీం తరఫున డాక్టర్ షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో మంగళవారం 26వ అనివర్సరీ డే సందర్భంగా గ్రామంలోని ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ బ్యాగులు మరియు బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిర్యానీ, ఫ్రూట్స్, స్వీట్లు, పండ్లు మరియు ఇతర రుచికరమైన ఆహార పదార్థాలతో కూడిన ఇఫ్తార్ బకెట్లను ప్రతి ఇంటికీ వెళ్లి అందజేశారు. రంజాన్ మాసంలో ఉపవాసం ముగించే సమయంలో ముస్లిం సోదరులు ఆనందంగా ఇఫ్తార్ చేసుకునేలా ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ జిలాని భాష మాట్లాడుతూ, స్టార్ క్రికెట్ టీం తరఫున రంజాన్







మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించే కార్యక్రమాన్ని 2001 సంవత్సరంలో ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నిరంతరంగా కొనసాగిస్తూ ఈ ఏడాది 26వ వార్షికోత్సవంగా నిర్వహించడం చాలా ఆనందంగా మరియు గర్వకారణంగా భావిస్తున్నామని అన్నారు.స్టార్ క్రికెట్ టీంకు చెందిన స్నేహితులు కొందరు విదేశాలలో ఉన్నప్పటికీ, వారు కూడా తమ వంతు సహకారం అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. వారి సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు.

అంతేకాకుండా,సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తితో జీవిస్తూ పేదలను, అనాధలను ఆదుకోవాలని, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరిపై దేవుని దయ (అల్లా కృప) ఉండాలని కోరుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం గ్రామంలో సామాజిక ఐక్యతను, పరస్పరసహకారాన్ని ప్రతిబింబించిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. స్టార్ క్రికెట్ టీం చేపట్టిన ఈ కార్యక్రమాన్నిస్థానికులుప్రశంసిస్తూ అభినందించారు.

# ఏపీ స్పోర్ట్స్ అథారిటీ నేతలకు ఘన స్వాగతం

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి కి, సత్కారం

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 10,**

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి కి, ఘన స్వాగతం లభించింది, ఈ సందర్భంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి. రాధాకృష్ణ, నివాసంలో తణుకు నియోజకవర్గ టీడీపీ మహిళా నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం



తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధి అవసరమని



నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళానాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నం శెట్టి .వెంకటరమణ, లక్ష్మీకాంతమ్మ దంపతులు అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 10**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ రైల్వే కోడూరు పట్టణం మద్రాస్ రోడ్డులోని శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ అధినేత చెన్నంశెట్టి వెంకటరమణ చెన్నం శెట్టి కాంతమ్మ దంపతులు మరియు వీరి కుమారుడు చెన్నంశెట్టి చరణ్, కుమార్తె చిన్నంశెట్టి జయ లక్ష్మి కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని చెన్నం శెట్టి వారి కుటుంబం వారి చేతుల మీదుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో అందరి ఆకలి తీర్చి కీర్తిశేషులు చెన్నం శెట్టి లక్ష్మీ నరసమ్మ 3 వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక అన్న సంతర్పణను ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కీర్తిశేషులు చెన్నం శెట్టి లక్ష్మీ నరసమ్మ వారికి వర్ధంతి నివాళులు తెలిపి చిన్నంశెట్టి వెంకటరమణ చెన్నం శెట్టి లక్ష్మీకాంతమ్మ దంపతుల కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టిన రోజులకు మరియు కుటుంబంలోని పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం రోజులు ముందుగా సంప్రదించాలన్నారు



9030068619,7382868619,9703105755, 8501005384,9440883354,7893603901

# నేటి విద్యార్థులే రేపటి భారత భాగ్యవిధాతలు : జిల్లా న్యాయ సేవధికార సంస్థ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మార్చి 10**

మహబూబాబాద్ జిల్లా,నేటి విద్యార్థులే రేపటి భారత భాగ్యవిధాతలని, వారు చిన్నతనం నుంచే దేశ న్యాయ వ్యవస్థపై కనీస అవగాహన కలిగి ఉండటం వల్ల ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ద బడతారని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం మండలం కల్వల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో పాల్గొన్న డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం చేకూర్చడంలో న్యాయస్థానాలు పోషించే పాత్రను వివరించారు.

ముఖ్యంగా నిరుపేదలకు, అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించే “లీగల్ ఎయిడ్“ వ్యవస్థగురించివిద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని ఆయన




సూచించారు.ప్రతి విద్యార్థి దేశ చట్టాలను, నియమ నిబంధనలను గౌరవించే అలవాటు చేసుకోవాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని, బాధితులకు అండగా నిలిచే గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్లఅప్రమత్తంగాఉండాలని ఆయన హెచ్చరించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ తప్పితే అది భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థిదశలోసామాజిక మాధ్యమాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినటువంటి లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి అందజేసిన నూతన విద్యా విధానం నివేదిక అవగాహన సదస్సు

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మార్చి 10**

మహబూబబాద్ జిల్లా జడ్పీహెచ్ఎస్ కురవి లో జరిగిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి అందజేసిన నూతన విద్యా విధానం నివేదిక అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ గారు మాట్లాడుతూ ప్రైవేటు ప్రభుత్వ ఉపాధ్యాయుల మధ్య ఉండే వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రభుత్వ ఉద్యోగులను కించపరిచే విధంగా ఉంది అన్నారు ప్రతి ఆవాస ప్రాంతంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలి ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలి అని విద్యా హక్కు చట్టం చెపుతుంటే దానికి విరుద్ధంగా కమిషన్ చేసిన



ప్రతిపాదనలు ఉన్నాయన్నారు కమిషనర్ రిపోర్టులో ఎవరో ఒక ప్రొఫెసర్ మాట్లాడినట్టు సాక్ష్యంగా తీసుకొని లోకల్ గా కాంటాక్ట్ పద్ధతిలో తక్కువ వేతనంతో పనిచేసి ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా పని చేస్తారు చేస్తున్నారని అనటం హాస్యాస్పదంఅన్నారు

పాఠశాల సమయానుసారంగా ఎన్ని పిరియడ్లు ఉండాలని కమిషన్ చర్చించలేదు

మనదేశంలో ఉన్న సంస్కృతిక విలువలు మన పూర్వీకులు మన చరిత్ర నుండి తెలుసుకున్నవే అలాంటివి అన్నింటిని దూరం పెట్టి విద్యార్థులలో విలువలను పెంచాలనే నిర్ణయం సమంజసం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు ప్రభుత్వానికి సమర్పించిన నూతన విద్య విధాన నివేదికలో అనేక మార్పులు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొరివి మండల అధ్యక్షులు కందగట్ల వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి సాంబశివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి వాయిద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# కిరాయి దారు రోడ్లపై చెత్త వేస్తే యజమానికి జరిమానా విధించాలి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 10**

తేదీ 10-3-25 మంగళవారం కమిషనర్ మల్కాజిగిరి మున్సి పల్ కార్పొరేషన్ వారు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.కార్యక్రమంలో వినయ్ కృష్ణా రెడ్డి ఐఏఎస్ కమీషనర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ వారు కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి 74 వార్డులు పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపినారు, ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణలో "అనుసంధానం చేయని ఇండ్లను గుర్తించుట మరియు స్వచ్ఛ ఆటో టాపర్లుకు అనుసంధానం చేయూట" కార్యక్రంలో భాగంగా ఈరోజు ఆనంద్ బాగ్ చౌరస్తాలో స్వచ్ఛ ఆటో టీప్పర్ డైవర్స్ వారితో ప్రత్యేకంగా మాట్లాడి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అది మీ భద్రత అని తెలిపినారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ వారీగా ఆ ప్రాంతంలో బహిరంగంగా చెత్త వచ్చినట్లయితే అందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లదే పూర్తి భద్రత అని తెలిపినారు, ఆ ప్రాంతంలో చెత్తలు ఉన్నట్లయితే పనితీరు బాగోలేదని అర్థం అని అన్నారు. నేటి నుండి ప్రతీ ఇంటి యజమాని తన ఇంటి లోని కిరాయి ధారులచే చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని అందుకు కిరాయి దారులతో మాట్లాడాలని ఎస్ ఎఫ్ ఏ లకు తెలుపుతారు, కిరాయిదారుడు చెత్త ఇవ్వకుండా రోడ్లపై బహిరంగ ప్రదేశాలలో వేసినట్లయితే ఇంటీ యాజమానికి జరిమానావిధించబడునని తెలిపినారు తెలిసినవారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాలు, రాష్ట్ర ల నుండి వచ్చినవారు ఎక్కడ తమ ఇంటిలోని చెత్త వేయాలో తెలియక డబ్బులు ఇవ్వలేక వారు అనేక




ప్రాంతాలలో రాత్రి సమయంలో బహిరంగంగా చెత్తవేయుచున్నారని అందుకు నగరం అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపినారు.కిరాయి దారు రోడ్లపై చెత్త వేస్తే యజమానికి జరిమానా విధించాలనిలి కొత్త కార్యక్రమము తీసుకున్నామని తెలిపినారు స్వచ్ఛ ఆటో టిప్పర్ వారు ప్రతిరోజు నిరుపయోగ వస్తువులు ఇంటి యజమానిని

అడిగిమరీ సేకరించాలని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అవసరమైన ప్రాంతాలలో రెసిడెన్షియల్ సంక్షేమ సంఘాలవారి నుండి తమకాలనీలోని వస్తువులను సేకరించాలని తెలిపినారు. ఎస్ ఎఫ్ ఏ పారిశుద్ధ పనులలో నిర్లక్ష్య వహించరాదని ప్రజలు ఆన్లైన్ కంప్లైంట్ ల ద్వారా ఫిర్యాదులు చేసినట్లయితే ఒక గంటలోపలనే వాటిని పరిష్కరించాలని లేనిచో ఎస్ఎఫ్ఏ లకు సంబంధిత అధికారులకు కూడా తీవ్రపరిమాణాలు ఉంటాయని తెలిపినారు.మల్కాజిగిరి మౌలాఆలీ లో ఎల్రక్టికల్ పోల్స్ అనేక ప్రాంతాలలో రోడ్లపై విచ్చలవిడిగా కనిపిస్తునయి ఆ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి మరియు వాహనదారుల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధిత అధికారులు ఒక క్రమ పద్ధతిలో డెసిగ్నేటెడ్ప్రాంతాలలోమాత్రమేభద్రపరుచుకోవాలని తెలిపినారు,

ప్రతిరోజు కూడా గ్రీన్ వేస్టు తొలగించుటకు ఒక ప్రత్యేక వాహనాన్ని సర్కిల్ కు ఏర్పాటు చేసినట్లు గ్రీన్ వేస్ట్ తొలగించుటకు మున్సిపల్ సిబ్బంది సేవలన వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు అదేవిధంగా మల్కాజిగిరిలో కాలనీలలో పర్యటించినప్పుడు మెట్రో వాటర్ వర్క్స్ అండ్ శివరేజ్ బోర్డు వారు డిసిల్టేషన్ చేసినటువంటి మట్టి కుప్పలు విపరీతంగా కనిపించుచున్నాయని వాటిని వెంట వెంటనే తొలగించాలని కిందిస్థాయి అధికారులు పనివారీ నిర్లక్ష్యం వల్లనే జరుగుతుందని ప్రజల అనేక ఫిర్యాదులు ఆన్లైన్లో ద్వారా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అందుకు సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తొలగించే వరకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ కమిషనర్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి వారు రఘు ప్రసాద్ ఏసీ శానిటేషన్ మరియు డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మహేశ్వర్ డిఈఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చింత శ్రీనివాస్ శా.సూపర్వైజర్, నర్సింగ్ రావు ఎస్ జే గిరి ఎల్లయ్య చిట్టిబాబు రాములు అలీ నవాజ్ వసంత లక్ష్మీబాయి మరియు స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# ఎల్కతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో కార్మెల్ హైస్కూల్లో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం

## ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి, మార్చి 10 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ హైస్కూల్లో మంగళవారం ఎల్కతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడం మరియు వాటికి దూరంగా ఉండేలా చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ డీఎస్పీ పుష్పన్ కుమార్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. చదువుతో పాటు మంచి అలవాట్లను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని




సూచించారు.అలాగే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైనచర్యలు వంటి అంశాలను వివరించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలు చేస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ




ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్కు దూరంగా ఉండి క్రీడలు, చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ కు ఘనంగా వీడ్కోలు

- సూపర్డెంట్ డాక్టర్ సునీల్ సేవలను అభినందించిన ఎమ్మెల్యే పాయం...
- ఏరియా ఆసుపత్రిపై ప్రజల్లో పెరిగిన ఆదరణకు ఎమ్మెల్యే పాయం కృషి మరువలేనిది .
- సూపర్డెంట్ డాక్టర్ సునీల్..
- ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక కృతజ్ఞతలు సూపర్డెంట్ డాక్టర్ సునీల్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ ఇన్ సర్వీస్ లో భాగంగా హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలోనీ వైద్య కళాశాల పిజి విభాగంలో, ఫోరెన్సిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో పీజీ పూర్తి చేసేందుకు వెళుతున్న క్రమంలో మణుగూరు ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. మణుగూరు ఏరియా ఆసుపత్రికి డాక్టర్ సునీల్ అందించిన సేవలను అభినందిస్తూ స్థానిక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డాక్టర్ సునీల్ మజ్నేకర్ ను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ, ఏరియా



ఆసుపత్రిలో స్పెషాలిటీ డాక్టర్లు సిబ్బంది కొరత తీవ్రంగా ఉండేదని డాక్టర్లు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కానీ ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులను త్వరితగతిన మంజూరు చేయించి అదేవిధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి అన్ని రకాల స్పెషాలిటీ వైద్యులను సిబ్బందిని నియమించి ఏరియా ఆసుపత్రిని సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారని అడిగిన వెంటనే ఏరియా ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై స్పందించి త్వరితగతిన నిధులు విడుదల చేసి ఆసుపత్రికి వస్తున్న రోగులకు మంచి సౌకర్యాలు వైద్యం అందే



విధంగా చొరవ చూపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారులకు ముఖ్యంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ,డి సి హెచ్ ఎస్ కు కృతజ్ఞతలు తెలిపారు. రెండు సంవత్సరాల ఫోరెన్సిక్ కోర్స్ పూర్తి అయిన తర్వాత మరల మన జిల్లాకే వచ్చి సేవలందిస్తానని తెలిపారు.

ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎంతో సహకారం చేస్తుంది

- రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్లు అందజేస్తుంది
- వీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్

**( జనసముద్రం న్యూస్ ) మార్చి 10 టెక్మాల్**

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతన్నలు ఉపయోగించుకోవాలని కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం రోజు టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా గతంలో డీడీలు కట్టిన 9 మంది లబ్ధిదారులకు 75% సబ్సిడీ ద్వారా వచ్చిన బ్యాటరీ స్ప్రేయర్లు,బ్రష్ కట్టర్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

రైతన్నలు నూతన యాజమాన్య పద్ధతులను పాటించివ్యవసాయంచేయాలని,పంట మార్పిడిచేస్తూ




అధిక దిగుబడులు సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుబ్బారావు సంబంధితఅధికారులు భగవాన్ రెడ్డి,రాజశేఖర్,రైతు ఉత్పత్తి సంఘం నాయకులు వెంకటేశం,మాజీ ఎంపీటీసీ సభ్యులు అంజయ్య,మాజీ సర్పంచ్ మొగిలి రెడ్డి,వార్డు సభ్యులు వెంకట్ గౌడ్, దుర్గయ్య,అనిల్ గౌడ్,సతీష్, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు డాకూరి లక్ష్మయ్య,ఎనగండ్ల మల్లేశం,పెద్దాపురంభూమయ్య,తలారిఅడివయ్య,వీర రెడ్డి,కిష్టయ్య,పోల్కం శ్రీనివాస్,రవి,సాయిలు ,ఆంజనేయులు గౌడ్,గజానంద్,కిరణ్ రెడ్డి,శ్రీకాంత్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు ఆత్మీయ సమ్మేళనం



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 10**

మేడ్చల్ మల్కాజిగిరి కీసర పరిధిలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఫేస్ టూ 25 బ్లాక్ లో ఘనంగా జరుపుకున్న మహిళలు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది, మహిళల సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ, అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ప్రెసిడెంట్ మరియు కమిటీ మెంబర్స్ ఈ కార్యక్రమంలో మహిళలుభారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను సన్మానించిన చేర్యూర్ గ్రామ సర్పంచ్ మరియు పాలకమండలి



**వెల్దండ, మార్చి, 11(జనసముద్రం న్యూస్)**

వెల్దండ నూతన ఎంపీడీవో గా కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం చేర్యూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసు మరియు పాలకమండలి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు,

ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండలు,వార్డు మెంబర్లు పురుగుల రమేష్, దాసరి లక్ష్మి,కేశమోని పూజ, గ్రామపంచాయతీ కార్యదర్శి హరణి, సందీప్, జంగయ్య, జగదీష్, వంశీ, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఎంపీడీఓను ఘనంగా సన్మానించిన బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు..

**దామరచర్ల మండలం.మార్చి 10.(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రంలో ఎంపీడీఓగా పనిచేస్తున్న అలివేలు మంగమ్మ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందడంతో బీసీ,ఎస్సీ,ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఇట్టి సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన అలివేలు మంగమ్మ ఎంపీడీఓగా పనిచేస్తూ జిల్లా పరిషత్



డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందడం అభినందనీయమని పార్టీలకు అతీతంగా పేద వర్గాలకు న్యాయం చేస్తూ వారి వృత్తిలో ఎక్కడ మచ్చ లేకుండా పనిచేస్తుండడం వలన ఈరోజు ఉన్నత స్థాయి పదవి అందుకోవడం జరిగిందని ఇదేవిధంగా మునుముందు అనేక ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు శారద నాయక్,గిరిజన సంఘం నాయకులు లక్కీ సింగ్ నాయక్,అర్జున్ నాయక్,మేష నాయక్,బైరం లక్ష్మీనారాయణ, కిషన్ నాయక్,లక్ష్మి,సుధా,రాజేశ్వరి,సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గుండేటి విజయ్ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన గుండేటి విజయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు మంగళవారం చొప్పదండి చొప్పదండి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5,000(ఐదు వేల రూపాయలు )ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్, స్థానిక యువకులు, వార్డు ప్రజలు పాల్గొని గుండేటి విజయ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 10**

మల్కాజిగిరి మౌలాలి డివిజన్లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు అవసరమైన పెన్లు, పెన్సిల్లు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ డివిజన్ అధ్యక్షుడు జి.డి. సంపత్ గౌడ్ ప్రవీణ్,యూసుఫ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల శీనివాస్ కపిల్ మహిళా నాయకురాళ్లు




ఆశ, ఇంద్రమ్మ, మరియు నాయకులు చంకు శ్రీనివాస్, గడ్డం సత్తన్న, మంద భాస్కర్, శ్రీనివాస్, చందు, పార్థు, పాండురంగ చారి, సిద్ధిక్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, విక్కీ, సాయి, తనీష్, పవన్, నీరజ్, హనీష్, రిషి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

**వెల్దండ, మార్చి, 11(జనసముద్రం న్యూస్)**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చేర్యూర్ గ్రామంలో రోడ్లను,మురికి కాలువలను మంగళవారం ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు,

ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రోడ్లు మరియు మురికి కాల్వలు శుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ కు సూచించారు,అలాగే అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలోశ్రీ లక్ష్మణ్, ఎంపీ ఓ ఈశ్వర్, గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొండల్, వార్డు మెంబర్లు పురుగుల రమేష్, దాసరి లక్ష్మి, కేశమౌని పూజ, గ్రామపంచాయతీ కార్యదర్శి హరణి, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టేక్మాల్ లో ఘనంగా గ్రామ దేవతల జాతర

**జనసముద్రం న్యూస్, మార్చి 10 టెక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ దుర్గమ్మ ల జాతర కార్యక్రమం గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ గారి నాయకత్వంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు అధికారులు సిబ్బంది యువకులు మహిళ సోదరీమణులు, గ్రామ ప్రజలు కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున



పాల్గొన్నారు కార్యక్రమంలో భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉంది ఈ జాతరను ఘనంగా అట్టహాసంగా నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ తిమ్మిగారు సుధాకర్ పాలకవర్గం ఘనంగా జరుగుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలిపారు

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా,

**- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుంది,**
**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 10, 2026:**

రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.

మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఆస్రా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 750 తోఫా కిట్లు రాగా మందమర్రి మండలానికి 112 కేటాయించడం జరిగిందని తెలిపారు.






మందమర్రి మున్సిపల్ పరిధిలో మైనారిటీ షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మందమర్రి మున్సిపాలిటీలోని 19 వ వార్డులో గల కబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిర్మాణానికి గల సమస్యలను త్వరలోనే పరిష్కరించి నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులసమన్వయంతోచర్యలుతీసుకుంటున్నామనితెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ఎ టి సి ఏర్పాటు కొరకు భూమి మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎటి సి లలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామాలయానికి ట్రస్ట్ బోర్డ్ నియామకం జరుగుతుందా?

**- 20 27 లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయి.**
**- వెంటనే ట్రస్ట్ బోర్డ్ నియమించండి ప్రభుత్వానికి భక్తుల విజ్ఞప్తి.**

**జనసముద్రం న్యూస్ మార్చి 10**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానమునకు ధర్మకర్తల మండలి నియామకం జరుగక సుమారు 13 సంవత్సరాలు పైగా అవుతోంది. శ్రీ రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ట్రస్ట్ బోర్డు నియామకం జరిగింది. అప్పటినుండి కేసీఆర్ టైములో సుమారు 10 ఏళ్లు ట్రస్ట్ బోర్డు ఏర్పాటు కాలేదు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో భద్రాచలం రామాలయానికి ధర్మకర్తల మండలి నియామకం జరుగుతుందని కాంగ్రెస్ లీడర్స్ ఆశతో ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటి మూడు ఏడాది నడుస్తున్నా ఇప్పటికీ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు కాకపోవడంతో, భద్రాచలం రామాలయం రాజులేని రాజ్యంగా నడక సాగిస్తోంది. మార్చి 27 మరియు 28 తేదీలలో శ్రీరామ నవమి, పట్టాభిషేకం ఉత్సవాలు జరుగుతున్న ఈ సమయంలో అయినా ధర్మకర్తల మండలి నియామకం జరుగుతుందని భక్తులు ఎదురుచూస్తున్నారు.

ముఖ్యంగా 20 27 జూలైలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. ఈ సమయంలో రామాలయం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. పుష్కర సమయంలో సుమారు ఒక కోటి మంది భక్తులు దక్షిణ అయోధ్యగా పేరుందిన భద్రాచలం దివ్య క్షేత్రంలోని పుణ్య గోదావరి నదిలో కోటి మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి పుష్కరవిధులు నిర్వర్తించుకుంటారు. గోదావరి పుష్కరా లు కేవలం 15 నెలలలో రానున్నాయి. ఈ సమయంలో అత్యంత ప్రధానమైన ట్రస్ట్ బోర్డు చైర్మన్ ను దైవభక్తి, పాప భీతి,సాంప్రదాయ అవగాహన నిండుగా ఉండి భక్తుల సౌకర్యా లకోసం నిస్వార్ధంగా బాధ్యతలు నిర్వర్తించే అర్హతలు ఉన్న వ్యక్తిని చైర్మన్గా, మరియు ధర్మకర్త లుగా హిందూ భక్తులను నియమించాలని భక్తులు కోరుతున్నారు.

హిందూ సమాజంలోని అన్ని వర్గాలకు ట్రస్ట్ బోర్డులో అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి . జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనసముద్రంన్యూస్,మార్చి 10:**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పిలుపునిచ్చారు. మూడవ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రతలో మూడో డివిజన్ నందు పరిసరాలను శుభ్రం చేసి, కాలువలలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసారు. అనంతరం అక్కడ ఉన్న కార్యకర్తలను, నాయకులు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రానున్న ప్రజాపాలన 99రోజుల కార్యక్రమంలో అదే విధంగా మీ డివిజన్లో ఉన్న స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, అన్ని ప్రజలకు ఉపయోగపడే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు.



మూడవ డివిజన్లో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న తోట

రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి డివిజన్ల వారీగా, అభివృద్ధి కార్యక్రమం కోసం, ప్రత్యేక నిధులు కేటాయిస్తారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు కొండ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, అశోక్, అబ్దుల్, బండి నాగరాజు, రాంబాబు, ప్రభాకర్, మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి పరిసర ప్రాంతాల్లో శ్రమదానం - పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రం న్యూస్ ), మార్చి 10 :**

ఐ డి ఓ సి కార్యాలయ పరిసర ప్రాంతాలలో శ్రమదానం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ఐడీఓసీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ స్వయంగా పాల్గొని కార్యాలయ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగిస్తూ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.



శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పేరుతో ప్రభుత్వమే మహిళలకు మండలానికి ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి విజ్ఞప్తి.

**గన్నవరం నియోజవర్గం జనసముద్రం న్యూస్**

భారతదేశంలో శతాబ్దాలుగా కొనసాగిన విద్యపై విధించినఆంక్షలు. భారతదేశంలోనిపూర్వపుశాస్త్రాలు, సంప్రదాయాలు వలన స్త్రీలు చదవకూడదు అనేదానికి బిన్నంగా సావిత్రి భాయిపూలే అనేక ఇబ్బందులు పడి చేసిన త్యాగాలు పలితంగా భారతదేశంలో మహిళలకు విద్య, అందిందని దాని కోన సాగింపులోనే నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి మండలానికి ఒక మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ రోజు గన్నవరం వైఎస్ఆర్ పార్టీ వంశీ గారి కార్యాలయంలో వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు నీలం బాలు అధ్యక్షతన జరిగిన సావిత్రి భాయిపూలే వర్ధంతి సభలో గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు.

**ఈ సందరబంగా ఆమే మాట్లాడుతూ**

గౌతమ బుద్ధుడు నుండి మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ వరకు అనేక మహనీయులు విద్య, సమానత్వం, స్వాభిమానానికి ఉద్యమించారు. అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేనుభారతదేశపుతొలిమహిళాఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. ఇది ఆధునిక భారతదేశ చరిత్రలో ఒకగొప్పసామాజికవిప్లవం. సావిత్రిబాయి పూలే గారు 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నైగాన్ గ్రామంలో జగదేవ్ పాటిల్ దంపతులకు జన్మించారు.




ఆమేపికు ఎనిమిదేళ్ల వయసులోనే జ్యోతిరావు గోవిందరావు పూలేతో బాల్య వివాహం జరిగింది.

ఆ కాలంలో భారతదేశంలో బాలికలకు విద్య దాదాపునిషేధితమే. అలాంటిసమయంలో1848లో పూనేలోనిబుధ్వార్పేటలోఅతిశూద్రబాలబాలికలకోసంజ్యోతిరావుపూలేమొదటిపాఠశాలనుప్రారంభించారు .ఆపాఠశాలలో సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగాపనిచేశారు.

సమాజంలోని కొందరు తీవ్రంగా వ్యతిరేకించి ఆమేపై రాళ్లు,మట్టి,పేడ కూడా విసిరినా సావిత్రిబాయి వెనక్కి తగ్గలేదు. చదువు కోసం, సమానత్వం కోసం, మహిళలగౌరవంకోసం ఆమె పోరాటం కొనసాగింది.

అందుకే ఆమేనుచదువుల తల్లి భారతదేశపుతొలి మహిళాఉపాధ్యాయురాలుఅని గౌరవంగా పిలుస్తారు

**మహిళల విముక్తి కోసం,**

ఆమే చేసిన సేవలు భారత చరిత్రలో నేటికైన గుర్తించి సావిత్రి భాయి గారి పేరుతో మండలానికి ఒక మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లకు ఆమే విజ్ఞప్తి చేశారు.

ఈకార్యక్రమంలోపార్టీఆపీస్కార్యదర్శివెంకటేశ్వర రావు, దిప్,ప్రకాశరావు, వెంకటేశ్వరావు, ఈదా పద్మ, కూనపూరెడ్డి రజిని,రాజేశ్వరి, దుర్గమ్మ, వెంకటేశ్వరమ్మ, సుజి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు సత్యనారాయణ మృతి బాధాకరం

## గ్రామీణ వైద్యుల సహాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటరావు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్ ,మార్చి 10:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, పోలారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సత్యనారాయణ మృతి చాలా బాధాకరం అని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు అన్నారు. మంగళవారం మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతక్రియల్లో వారు పాల్గొన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

సౌమ్యుడు, మితభాషి అయిన అందరి మన్ననలు పొందిన, గ్రామీణ వైద్యులు ఆకస్మిక మరణం ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సహాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి నటరాజ్ అంగోజు, జిల్లా సహాయ కార్యదర్శి గడదేసి ప్రేమ్ కుమార్, ఇల్లందు మండల అధ్యక్షులు కాంతారావు, మండల కార్యదర్శులు మోహన్ రావు, సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, చాంద్ పాషా, భద్రం, గ్రామీణ వైద్య సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం , స్థానిక విద్యానగర్లో ఉన్న నారాయణ పాఠశాల నందు" సైబర్ భద్రతపై అవగాహన సదస్సు"

**జనసముద్రం న్యూస్ ,మార్చి 10**

నేటి డిజిటల్ యుగములో విద్యార్థులు ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ పాఠశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో నిపుణులు పిలుపునిచ్చారు.

పాఠశాల యజమాని ఆధ్వర్యంలో జరిగిన

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు శ్రీ శ్రీధర్ గారు గన్నవరం ఎస్ఐ ప్రశాంతి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు మరియు ఫోటోలు పంచుకోకూడదని విద్యార్థులకు తెలియజేశారు.

బ్యాంకింగ్ వివరాలు మరియు పాస్వర్డ్ ఎవరికీ తెలియజేయకూడదని, బలమైన పాస్వర్డ్ ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు.

ఆన్లైన్లో ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భయపడకుండాతల్లిదండ్రులకులేదాఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నంబర్ కి ఫిర్యాదు చేయమన్నారు.







ఆన్లైన్ గేమ్స్ ఆడే సమయంలో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు.

సాంకేతికతను అంది పుచ్చుకోవడం ఎంత అవసరమో దానివల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండటం అంతకంటే ముఖ్యం అని సబ్ఇన్స్పెక్టర్స్శ్రీధర్ , ప్రశాంతి తెలియజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గారైన షేక్ మస్తాన్ భాషా , ఏ.జీ. ఎం సత్తిరెడ్డి , అకాడమిక్ డీన్ నవీన మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

## - రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ , మార్చి 10:**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

మంగళవారం ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాలసందర్భంగాపాతపాల్వంచలోనిమజిద్-ఎ-మహ్మదీయ మజిద్ లో కొత్వాల తోపాటు ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు

ఈ సందర్భంగా 'కొత్వాల' మాట్లాడుతూ ఎంతో నియమ నిష్టలతో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సభ్యులు షేక్ జానీమియా, షేక్ ఖాజామియా, షేక్ ఖయ్యుమ్, ఎండి ఇమామ్, షేక్ యాకుబ్, షేక్ హయమత్ , షేక్ షాకీర్, షేక్ నజీర్, సయ్యద్ యాకుబ్, కరీమ్, ఖుర్షిద్, వాసుమల్ల సుందర్ రావు, వనమా చినబాబు, చిన్న పండు, తిరుపతి, యాటా నాని, యాదా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram